# విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్

<u>పత్రిక ప్రకటన</u>

ది.23.02.2017 శ్రీ కాంతి రానా టాటా, ఐ.పి.ఎస్., డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్ ట్రాఫిక్ గారు విజయవాడ సిటీలో రోడ్ ప్రమాదాలు నివారణకై సిటీ ట్రాఫిక్ పోలీసులు చెపట్టిన చర్యలపై పత్రిక ప్రకటన విడుదల చేసారు.

- 2014, 2015, 2016 సంవత్సరములలో 1668, 1644, 1640 రోడ్ ప్రమాదములు **విజయవాడ సిటీలో** సంభవించినట్లు తెలిపారు.
- 2014, 2015, 2016 సంవత్సరములలో సంబవించిన ప్రమాదములలో 841, 806, 737 రోడ్ ప్రమాదములు **<u>నేషనల్ హైవేలపై</u>** సంభవించినట్లు తెలిపారు.

విజయవాడ సిటీ గుండా 03 నేషనల్ హైవేలు NH-65 (పూణే-మచిలీపట్నం) NH-16(చెన్నై-కలకత్తా) మరియు NH-30 (ఇబ్రహింపట్నం-సిత్తర్గంజ్) 73.8 కి.మీ. ప్రయనిస్తున్నయన్నారు.

**<u>బ్లాకు స్పాట్స్:</u>**

గత మూడు సంవత్సరములలో జరిగిన ఆక్సిడెంట్లు సగటున 10 కంటే ఎక్కువ ప్రమాదములు జరిగితే 'A' కేటగిరి గాను, 10 కంటే తక్కువ 05 కంటే ఎక్కువ ప్రమాదములు జరిగితే 'B' కేటగిరి గాను, 04 కంటే తక్కువ ప్రమాదములు జరిగితే 'c' కేటగిరి గాను గుర్తించమన్నారు. గత మూడు సంవత్సరములో జరిగిన ప్రమాదముల ఆధారముగా 150 బ్లాకు స్పాట్స్ గుర్తించి వీటిపై దృష్టివారించామన్నారు. 'A' కేటగిరి క్రింద 09 బ్లాకు స్పాట్స్ గుర్తించామని (1) గాంధీ బొమ్మ సెంటర్, గన్నవరం, NH-16 (2) నేతాజీ బ్రిడ్జి, NH-16 (3) మహానాడు జంక్షన్, NH-16 (4) నిర్మల కాన్వెంట్ జంక్షన్, NH-16 (5) రామవరపాడు జంక్షన్, NH-16 (6) టైం హాస్పిటల్, NH-65 (7) పోరంకి సెంటర్, NH-65 (8) బుడమేరు ఫ్లైఓవర్ (9) రాఘువేంద్ర ధియేటర్, అజిత్ సింగ్ నగర్. ఈ బ్లాకు స్పాట్స్ నందు ట్రాఫిక్ అవగాహనా ఫ్లెక్స్ ఏర్పటుచేయడమైనది. VMC, R&B మరియు పంచాయతి రాజ్ డిపార్టుమెంటుల సహకారములతో రోడ్ అబివృద్ధికై చర్యలు చేపడుతున్నామన్నారు.

**<u>MAKE VIJAYAWADA CITY ACCIDENT FREE:</u>**

ప్రమాదాల రహిత విజయవాడ సిటీ లక్ష్యముతో విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్ విభాగము పనిచేస్తుంది అన్నారు. దీనిలో భాగముగా ప్రతేక తనికీలను విజయవాడ సిటీలో నిర్వహిస్తున్నామన్నారు.

**మద్యం సేవించి వాహనము నడుపుతున్న వారిపై తనికీలు:**

ప్రతిరోజు రాత్రి సమయములలో మద్యం సేవించి వాహనములు నడుపుతున్న వారు లక్ష్యముగా నగరములో వాహన తనికీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 01 జనవరి నుండి 22 ఫిబ్రవరి వరకు నిర్వహించిన తనికీలలో 592 కేసులు నమోదుచేయగా 467 కేసులలో ముద్దయిలను కోర్టులో ప్రవేసపెట్టగ 7,29,000 రూపాయలు జరిమానా విదించటం జరిగింది. గౌరవ కోర్ట్ ఆదేశాల ప్రకారము 02 రోజులు ట్రాఫిక్ వీదులలో ముద్దాయిలను వినియోగించటం జరిగింది. 125 కేసుల పెండింగ్ లో ఉన్నవి. పలుమార్లు డ్రంక్ & డ్రైవ్ కేసులో పట్టిబడిన వారి డేటా అడారముగా వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు.

**ప్రమాదకర డ్రైవింగ్ చేస్తున్న వారిపై తనికిలు:**

19 జనవరి నుండి 05 ఫిబ్రవరి వరకు వెతిరేఖ దిశలో ప్రయాణము చేయటం, వన్ వే అతిక్రమించటం, ప్రమాదకరంగ వాహనము నడపటంపై ద్రుష్టి చారించి ప్రత్యేక తనికీలు విజయవాడ సిటీ పరిదిలో అన్ని ప్రాంతములలో నిర్వహించామన్నారు. 1915 కేసులుపెట్టి 1645 కేసులలో ఫైనువిదించినట్లు తెలిపారు. 270 వాహనములను గతములో విదించిన ట్రాఫిక్ జరిమానాలు చెల్లించని కారణమున సీజ్ చేసినట్లు తెలిపారు.

**విద్యార్థులపై ప్రత్యేక తనికీలు:**

17 ఫిబ్రవరి నుండి విజయవాడ సిటీలో రికార్డ్లు లేకుండా వాహనములు నడుపుతున్న విద్యార్థులు లక్ష్యముగా వాహన తనికీలను అన్ని ప్రముఖ కళాశాలల ముక్య జంక్షన్లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 17 ఫిబ్రవరి నుండి 22 ఫిబ్రవరి వరకు నిర్వహించిన తనికిలలో 212 మంది విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులను పిలిపించి KS ట్రాఫిక్ కాంప్లెక్స్ నందు ప్రతిరోజు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమణ వలన చట్టపరమై చర్యలు మరియు మోటార్ వాహన చట్టంలో రూల్స్ పై అవగాహన కల్పిస్తున్నట్లు మరియు రోడ్ ఆక్సిడెంట్ దృశ్యాలను మరియు గణాంకాలను చూపించి తల్లిదండ్రులను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనికిలలో కే.బి.ఎన్. కాలేజ్, ఎస్.ఆర్.ఆర్. కాలేజ్, వి.ఆర్. సిద్దార్థ కాలేజ్, పి.బి.సిద్దార్థ కాలేజ్, నలంద కాలేజ్, లయోలా కాలేజ్, శారద కాలేజ్, చైతన్య కాలేజ్ మరియు ఇతర కాలేజీ విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనములు నడుపుతున్నట్లు గుర్తించి, లైసెన్స్ లేనివారికి వాహనము ఇచ్చిన వారికి మరియు వాహనము నడిపిన విద్యార్థులకు M.V. Act జరిమానాలు విదిస్తున్నట్లు తెలిపారు.

**ట్రాఫిక్ అవగాహనా సద్దస్సులు:**

జనవరి 07 న విజయవాడ ట్రాఫిక్ పోలీస్ ఆద్వర్యములో కృష్ణ జిల్లా ఆర్.టి.ఎ., మరియు డి.ఎల్.ఎం.ఆర్.ఎం. ట్రస్ట్, విజయవాడ సహకారముతో కానూరు వి.ఆర్. సిద్దార్ధ ఇంజనీరింగ్ కాలేజీ నందు రహదారి భద్రత సద్దస్సు నిర్వహించటం జరిగింది. ఈ సద్దాస్సుకు 700 ఇంజనీరింగ్ విద్యర్థులు హాజరైనారు. వీరికి ట్రాఫిక్ రూల్స్, రహదారి భద్రతపై అవగాహనా కల్పించటం జరిగింది.

జనవరి 11 న విజయవాడ ట్రాఫిక్ పోలీస్ ఆద్వర్యములో విజయవాడ ఎన్.ఎస్.ఎం. స్కూల్ నందు రోడ్ సిగ్నల్స్ పై డ్రాయింగ్ పోటీలు నిర్వహించటం జరిగింది. ఈ సద్దాస్సుకు 200 ఇంజనీరింగ్ విద్యర్థులు హాజరైనారు. వీరికి ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్ భద్రతపై అవగాహనా కల్పించటం జరిగింది.

జనవరి 28 న విజయవాడ ట్రాఫిక్ పోలీస్ ఆద్వర్యములో కృష్ణ జిల్లా ఆర్.టి.ఎ., డి.ఎల్.ఎం.ఆర్.ఎం. ట్రస్ట్, విజయవాడ సహకారముతో శ్రీ పొట్టి శ్రీరాములు మరియు చలువాది మల్లికార్జున రావు ఇంజనీరింగ్ కళాశాలల యందు రహదారి భద్రత సద్దస్సులు నిర్వహించటం జరిగింది. ఈ సద్దాస్సుకు 500 మరియు 700 విద్యర్థులు హాజరైనారు. వీరికి ట్రాఫిక్ రూల్స్, రహదారి భద్రతపై అవగాహనా కల్పించటం జరిగింది.

ఫిబ్రవరి 18 న గంగురు దనేకుల ఇంజనీరింగ్ కాలేజీ నందు విజయవాడ ట్రాఫిక్ పోలీస్ ఆద్వర్యములో కృష్ణ జిల్లా ఆర్.టి.ఎ., మరియు డి.ఎల్.ఎం.ఆర్.ఎం. ట్రస్ట్, విజయవాడ రహదారి భద్రత సద్దస్సు నిర్వహించటం జరిగింది. ఈ సద్దస్సుకు 500 ఇంజనీరింగ్ విద్యర్థులు హాజరైనారు. వీరికి ట్రాఫిక్ రూల్స్, రహదారి భద్రతపై అవగాహనా కల్పించటం జరిగింది.

రోడ్ ప్రమాదముల నివారణకై స్వచ్చంద సంస్థలు బాగస్వాములు కావాలని మరియు నగర ప్రజలు సహకరించాలని కోరినారు.

@@@